## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు విద్యార్థి ఎంపిక



ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థి విష్ణువర్ధన్

షాద్‌నగర్ టౌన్, డిసెంబర్ 7: పంజాబ్‌లోని గురు కృషి యూనివర్సిటీలో ఈ నెల 19 నుంచి జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ(విలువిద్య)జాతీయ స్థాయి పోటీలకు షాద్‌నగర్ ఎస్వీపీ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థి విష్ణువర్ధన్ గురువారం ఎంపికయ్యారు. పాలమూరు యూనివర్సిటీలో జరిగిన సెలక్షన్‌లో ఎంపికైన విష్ణువర్ధన్ ప్రస్తుతం గచ్చిబౌలి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో శిక్షణ తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. జాతీయస్థాయిలో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యేను అభినందిస్తున్న మదచల గురుపీఠం అధ్యక్షుడు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 7:చేవెళ్ల హాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాలె యాదయ్యను గురువారం ఆయన నివాసంలో మదచల గురుపీఠ రాజయోగాశ్రమ సేవా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు దయానంద నాగుల వెంకటేశం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

మొయినాబాద్, డిసెంబర్ 7:మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంధ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మండల పరిసత్ అధ్యక్షురాలు గునుగుర్తి నక్షత్రం అధ్యక్షతన జరుగనుందన్నారు. అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962



స్వయంభు శివలింగాన్ని దర్శించుకుంటున్న భక్తులు



గుండంలో స్నానాలు ఆచరిస్తున్న చిన్నారులు, పెద్దలు

# కార్తిక స్నానాలు చేసి.. స్వామి వారిని తలచి

మంచాల, డిసెంబర్ 7 : మంచాల మండలం ఆరుట్ల గ్రామ సమీపంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మొత్తం శివనామస్మరణతో మార్మోగాయి. గుండంలో కార్తిక స్నానాలను ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎంతో మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి ఏటా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. స్వామి దర్శనం అనంతరం దేవాలయ సమీపంలోని తులసి కోట, శివలింగం వద్ద కార్తిక దీపాలను వెలిగించి మహిళలు తమ మొక్కులను చెల్లించారు. అనంతరం వనభోజనాలు చేశారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



రైతులతో మాట్లాడుతున్న చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 7 : మండల పరిధిలో గ్రామాల కూరగాయల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పామెన గ్రామంలో గురువారం సర్పంచ్ అక్నాపురం మల్లారెడ్డి, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని కూరగాయలు పండించే రైతులు పండించిన కూరగాయలను నగరంలోని బోయిన్‌పల్లి, గుడిమల్కాపూర్, షాద్‌నగర్, శంషాబాద్ మార్కెట్‌లకు తరలిస్తున్నారని, వ్యయ ప్రయాసల కోర్చి దూర ప్రాంతాలకు తీసుకెళ్తున్న క్రమంలో వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చేవెళ్ల మండల కేంద్రంలో మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నేరుగా హోల్ సేల్ రీటెయిలర్స్‌తో సంప్రదింపులు జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. నేటి నుంచి అన్ని గ్రామాల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ మహేందర్, పామెన రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న సర్పంచ్ పోనమోని కేతన

షాబాద్, డిసెంబర్ 7: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కుమ్మరిగూడ సర్పంచ్ పోనమోని కేతన అన్నారు. గురువారం మండల పరిధిలోని కుమ్మరిగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉదయం టిఫిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులను కడుపు నిండా భోజనం పెట్టేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల్లో ఉదయం పూట టిఫిన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సింగప్పగూడెం నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ మాన్యానాయక్

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 7 : ఫరూఖ్‌నగర్ మండలలలోని పుల్చర్లకుంట తండాకు చెందిన సరిత వివాహానికి గురువారం తండా సర్పంచ్ మాన్యానాయక్ రూ.5016 అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తండాలో ఎవరూ విహహం చేసుకున్నా తన వంతు సాయంగా రూ.5016లు అందజేస్తునట్లు తెలిపారు.

## వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి

ఆదిబట్ల, డిసెంబర్ 7 : వేటకు వెళ్లిన వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఈ ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదిబట్ల సీఐ రఘువీర్‌రెడ్డి వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం సాలిపేట గ్రామానికి చెందిన ఏకుల శివశంకరవరప్రసాద్ (23) తన భార్య మౌనికతో కలిసి మూడు సంవత్సరాలుగా నగరంలోని బాలాపూర్ మండలం మీర్‌పేటలో నివాసం ఉంటున్నారు. తాపీ పని చేస్తు జీవనం గడుపుతున్నారు. పని లేని రోజుల్లో తోటి పనివాళ్ల తో కలిసి కుందేళ్లు, చేపల వేటకు వెళ్లే వారు. బుధవారం ఉదయం తమ తోటి పనివాళ్లు చేవూరిచెంచు సుబ్రమణ్యం, చేవూరి ఆదినారాయణ, కత్తి నారాయణతో కలిసి తుర్కయంజాల్ వద్ద ఆదిత్యనగర్‌లోని ఇటీవల కోతకు గురైన పంట పొలాలకు సమీపంలోని బహిరంగ ప్రదేశంలో విడివిడిగా కుందేళ్ల ఉచ్చులు వేస్తున్నారు. అక్కడ ఒక ధాన్యం కుప్ప పక్కన శివశంకర్ ఉచ్చు వేయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా మెరుపు మెరిసింది. వెంటనే తోటి పనివారు శంకర్ వద్దకు వెళ్లి చూడగా విద్యుదాఘాతంతో శంకర్ మృతి చెందాడు. అక్కడ తీగను ఏర్పాటు చేసిన అనంతరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హామీలను నెరవేర్చకుంటే పోరాటమే..




ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న మియాపూర్ డివిజన్ టీఎన్ నగర్ వాసులు

మియాపూర్, డిసెంబర్ 7: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరాల్సిందేనని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వాటి అమలులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎన్నికైన గాంధీని నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన పార్టీ శ్రేణులు, కాలనీ సంఘాల ప్రతినిధులు గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఏడాదికి 330 రోజులు పని చేసానని, సింహభాగం పురోగతి వైపు నడిపించానన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తాను మునుపు కంటే అధిక నిధుల సాధనకై ప్రస్తుత ప్రభుత్వంతో పోరాడుతానని, మరింత అభివృద్ధి దిశగా నియోజకవర్గాన్ని తీసుకెళతానన్నారు. నియోజకవర్గ ప్రజలందరి తోడ్పాటు వల్లే తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచానని, తిరిగి వారి సేవలోనే తరిస్తానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ప్రజల గొంతుకై పని చేస్తానని, విశ్వాసాన్ని ఏమాత్రం పోగొట్టుకోనని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు